మారేడ్‌పల్లి: మోండా డివిజన్ మారుతివీధిలో రాముడు, లక్ష్మణుడు, సీత, హనుమంతుడి వేషధారణలో చిన్నారులు

సికింద్రాబాద్: శ్రీనివాస్‌నగర్ కాలనీలో శ్రీరాముడి ప్రత్యేక పూజలో పాల్గొన్న నాయకులు

మారుమోగిన రామనామం

● భక్తుల ప్రత్యేక పూజలు ● కిటకిటలాడిన రామాలయాలు ● పలు చోట్ల అన్నదానాలు..తీర్థ ప్రసాదాలు ● ఎటు చూసిన కాషాయ తోరణాలు..జెండాలు

సికింద్రాబాద్,జనవరి22: సికింద్రాబాద్,సనత్‌నగర్,కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలోని పలు ఆలయాల్లో శ్రీరామ నామస్మరణ మారుమోగింది.ఎటు చూసినా అంతా రామమయమైంది. వాడవాడలా శ్రీరాముని భక్తి పాటలు మారుమోగాయి.పలు ఆలయాల్లో శ్రీరాముని కల్యాణం ఘనంగా జరిగింది.సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు పత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు,తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేశారు. ప్రధాన చౌరస్తాలు,కూడళ్లలో యువకులు టెంట్లు వేసి శ్రీ సీతా రామ చంద్రమూర్తి,లక్ష్మణ, హనుమాన్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎటు చూసినా కాషాయ తోరణాలు,కాషాయ జెండాలు రెపరెపలాడాయి. వాహనాలకు కాషాయ జెండాలను కట్టి జైశ్రీరామ్.....జైజై శ్రీరామ్ అంటూ ర్యాలీలు నిర్వహించారు. అలాగే పలు ఆలయాల్లో హనుమాన్ చాలీసా ,శ్రీరామ తారక మంత్ర పఠనము,హనుమాన్ సమేత శ్రీరామచంద్ర స్వామి వారికి మహా హారతి పూజా కార్యక్రమాలను జరిపారు.సికింద్రాబాద్ లోని పాట్ మార్కెట్ లో శ్రీ రామ్ యువ సేన ఆద్వర్యంలో భారీ శోభాయాత్ర జరిగింది. ఈ యాత్రను పద్మారావు గౌడ్ ప్రారంభించారు.

● సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో స్థానిక నాయకులు శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కీర్తి , శోభారాణి, నాగ శిరోమణి, స్వర్గం భాగ్యమ్మ, సౌజన్య దీప్తి కన్నాభిరామ్, వనమాల శ్రీనివాస్, సాయి గణేశ్, గౌతమ్ పాల్గొన్నారు.

● బేగంపేట్: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీరాముని ప్రత్యేక పూజలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్రలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు శ్రీకాంత్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని అమీర్‌పేట్, సనత్‌నగర్, బేగంపేట్, రాంగోపాల్‌పేట్, మోండామార్కెట్ డివిజన్‌లలో, బేగంపేట్‌లోని ఎస్పీ రోడ్డు హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అమీర్‌పేట్ కుమ్మరి బస్తీలో తహసీల్దార్ కార్యాలయం వద్ద హనుమాన్ ఆలయానికి నూతనంగా నిర్మించిన షెడ్డును శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు మహేశ్వరి,కొలన్ లక్ష్మీ బాల్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రెడ్డి, గులాబ్‌సింగ్, లలితా, గోపిలాల్‌చౌహాన్,అలాగే రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, రూప, శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి హరికృష్ణ, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట్: శ్రీ సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సికింద్రాబాద్: శ్రీరాముడి శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు



బేగంపేట్: మహంకాళి ఆలయ సమీపంలో సీతారాముల ప్రత్యేక పూజలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

బేగంపేట్: రాంగోపాల్‌పేట్,మోండాలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అడ్డగుట్ట బస్టాప్ సమీపంలో శ్రీ రాముడి పూజలో పాల్గొన్న ఓం జై గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు

అమీర్‌పేట: ఎస్ఆర్‌నగర్‌లో రెండు వేల లడ్డూలు పంపిణీ చేస్తున్న తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్షులు వెల్లాల రాంమ్మోహన్

కంటోన్మెంట్: కంసారి బజార్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తదితరులు

కంటోన్మెంట్: కంసారి బజార్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

భోలక్‌పూర్‌లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో నవగ్రహాల విగ్రహాల ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించారు. బీఆర్ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ డ్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు, సభ్యులు నాగలక్ష్మి, లక్ష్మీనారాయణ, దాత వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకిస్తున్న విద్యార్థులు

సికింద్రాబాద్:నామాలగుండులోని వీరాంజనేయ స్వామి ఆలయంలో..



సికింద్రాబాద్: సీతాఫల్‌మండి రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

బేగంపేట్: డివిజన్‌లోని శ్రీ సీతారాముల ప్రత్యేక పూజ,పల్లకి సేవలో పాల్గొన్న కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి

ఉస్మానియా యూనివర్సిటీ: మాణికేశ్వరీనగర్‌లో అన్నదానం

బన్సీలాల్‌పేటలోని ఓ ఇంటి ఎదుట వేసిన సీతారాముల ముగ్గు

కంటోన్మెంట్:చిన్నతోకట్టలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్.

కంటోన్మెంట్:రెండో వార్డు మార్గదర్శి కాలనీలో అన్నదానం..

ప్రజావాణికి స్పందన కరువు

ప్రజావాణిలో పాల్గొన్న జోనల్ కమిషనర్ రవికిరణ్, అధికారులు

సికింద్రాబాద్, జనవరి 22: సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజలనుంచి స్పందన కరువైంది. జోనల్ కమిషనర్ రవికిరణ్,సర్కిల్ కార్యలయంలో డీసీ సుధాంష్ ప్రజావాణిలో పాల్గొన్నారు. ఉదయం పదిన్నరకు ప్రజావాణి ప్రారంభమైంది. అయితే సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మున్సిపల్ డివిజన్ల నుంచి వినతులు ఏమీ రాలేదు. జోనల్ కార్యాలయంలో జడ్సీ రవికిరణ్ నిర్వహించిన ప్రజావాణిలో కేవలం మూడు దరఖాస్తులు వచ్చాయి.ఇందులో మొదటగా వెస్ట్ మారేడుపల్లిలో సీసీ రోడ్డు దెబ్బతిందని,ఇందిరా పార్క్ నిర్వహణ సరిగ్గా లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఆయా దరఖాస్తులపై విచారణ చేపడుతామని జోనల్ కమిషనర్ రవికిరణ్ తెలిపారు.

తిరుగుబాటుతోనే వర్గీకరణ సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్య

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 22: తిరుగుబాటుతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య అన్నారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకోసం ఉస్మానియా యూనివర్సిటీలో సోమవారం సదస్సును నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాపయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వర్గీకరణ జాప్యం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కమిటీల పేరుతో మరోసారి మాదిగలను మభ్యపెడదామని చూస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గెలవన్న, డాక్టర్ మేడి రమణ, విజయ్, రాజేశ్, నరసింహ, సంగమేశ్, వీరేశ్, వెంకట్, కొండల్, మానిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై బీజేపీ దాడి సిగ్గుచేటు

రాహుల్‌కు మద్దతుగా ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 22: దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రపై బీజేపీ నాయకులు దాడిచేయడం సిగ్గుచేటని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ మండిపడ్డారు. రాముని పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. రాహుల్ యాత్రకు మద్దతుగా ఉస్మానియా యూనివర్సిటీలోని మెయిన్ లైబ్రెరీ ఎదుట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బీజేపీ దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేడ శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, సుమన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా చేయాలి

సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న స్థానిక కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,జనవరి22: సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగంగా,నాణ్యతగా చేయాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అధికారులను ఆదేశించారు.సోమవారం కార్పొరేటర్ హేమ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ బస్తీ, మేడి బావి సీతారాం నగర్ ప్రాంతాల్లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండు ప్రాంతాల్లో కలిసి రూ.85 లక్షలతో ఈ పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం

అమీర్‌పేట్, జనవరి 22:స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐఎంఏ మాజీ సభ్యులు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు పేర్కొన్నారు. బేగంపేట్‌లోని హోటల్ ప్లాజాలో ఆల్కవిజ్ పేరుతో మార్కెట్లోకి వస్తున్న నీటి ఉత్పత్తులను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ.ఎల్.వెంకట్రావు మాట్లాడుతూ ఆధునిక సమజాంలో మనం ఎదుర్కొంటున్న సమస్య అనారోగ్య సమస్యలకు తగిన పోషక విలువలతో కూడిన నీటి లభ్యత లేకపోవడమే కారణమన్నారు. ఆర్‌వో నీరు దీర్ఘకాలంలో ఎముకల పటుత్వ సమస్యలతో పాటు అనేక ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతోందన్నారు. సంపూర్ణ కాల్షియం, మెగ్నిషియం వంటి విలువలుండే ఆల్కలిన్ నీటిని ప్రజలు తీసుకోవాలని సూచించారు. ఆల్కవిజ్ పేరుతో మార్కెట్లోకి ఆల్కలిన్ నీటిని ప్రవేశపెడుతున్న రవిప్రకాశ్‌ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

ఫుట్‌బాల్‌ను ప్రోత్సహించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న భారత మాజీ ఫుట్‌బాల్ కెప్టెన్ అరుల్ రాజ్ తదితరులు

బొల్లారం,జనవరి 22: ఫుట్‌బాల్ క్రీడలను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని భారత ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ లూయిస్ విక్టర్ అరుల్ రాజ్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలో యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ కెప్టెన్ అరుల్ రాజ్ మాట్లాడుతూ..యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 4 వరకు సీఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జంట నగరాల నుంచి 12టీమ్‌లు ఈ పోటీల్లో పాల్గొంటాయని వెల్లడించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మైఖేల్ అబ్రహం,బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్,రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్,అకాడమీ (కోశాధికారి) రేమాండ్ హర్‌వుడ్, బెర్నాడ్,ప్రతాప్ శీలన్,జాన్ రాడిక్స్, తదితరులు పాల్గొన్నారు.